RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 7-8- 2026 సంపుటి : 6 సంచిక : 179 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

మిగతా 2లో



- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటీ సిఎం భట్టి ఆనందం

మంచిర్యాల,ఆగస్ట్6 **అభ్యుదయం:** సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు.మంచిర్యాలజిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగ ుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి



## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

2లో

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

- అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2లో

## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

- ఏపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్ఎంబీ
- తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు
- జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరటంతోనే తెలంగాణ సాకారం
- జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు



సిద్దిపేట,ఆగస్ట్6 ,**అభ్యుదయం**

కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా

మిగతా 2లో



## వైఎస్ జగన్ భద్రతను గాలికొదిలేస్తున్న కూటమి సర్కార్

- అక్రమాల పుట్టగా డీఎస్పీ , క్షీణించిన శాంతిభద్రతలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వైఎస్సార్సీపీ ఎంపీల ఫిర్యాదు

2లో

# తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

- కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు
- జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్
- స్పెషల్ సాంగ్‌తో సంచలనం సృష్టించిన యువ సంగీత దర్శకుడు
- నిహిత్ సంభవ్ పాటకు సోషల్
- మీడియాలో విశేష ఆదరణ

నిహిత్‌కు కేటీఆర్ ప్రత్యేక అభినందనలు



హైదరాబాద్,ఆగస్ట్6 ,**అభ్యుదయం**

తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.

దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్ధ లేకుండా, సమాంతరంగా

- మిగతా 2లో పేజిలో

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు



- ముఖ్యమంత్రి ఆదేశాలతో
- పాఠశాలను సందర్శించిన కలెక్టర్
- ఉపాధ్యాయినితో మాట్లాడిన సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్
- పాఠశాలలో గదుల నిర్మాణానికి రూ.25లక్షలు విడుదల

మిగతా 2లో

## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

హైదరాబాద్,ఆగస్ట్6: తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి.

కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి

. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం




న్యూఢిల్లీ,ఆగస్ట్6

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

## గోపాలపురం పాఠశాలకు రూ.25లక్షలు మంజూరు

హైదరాబాద్,ఆగస్ట్6

గోపాలపురం ప్రాథమిక పాఠశాలలోగదుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25లక్షలు మంజూరు చేసింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంగోపాలపురం ప్రభుత్వ ప్రాథమికపాఠశాలలోగదులు శిథిలమైన తీరుపై పత్రికలో ప్రచురితమైన కథనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే పాఠశాలను సందర్శించి, వసతులకల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ దివాకరను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రిన్సిపల్సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఉపాధ్యాయిని ఇందిరతో మాట్లాడారు. పాఠశాలలోపరిస్థితులను గురించి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆదేశాలతోకలెక్టర్ దివాకర గురువారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల అభివృద్ధిపై చొరవ చూపిన ఉపాధ్యాయిని నిమ్మతోట ఇందిరను అభినందించారు. పాఠశాలలో గదుల నిర్మాణానికి రూ.25లక్షలు విడుదల చేస్తున్నట్లు ఆమెకు తెలియజేశారు. ఆ వెంటనే నిధులు మంజూరు చేశారు.

## వైఎస్ జగన్ భద్రతను గాలికొదిలేస్తున్న కూటమి సర్కార్

న్యూఢిల్లీ, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి భద్రతను కల్పించడంలో రాష్ట్రంలో కూటమి సర్కార్ పదే పదే విఫలమవుతోందని పార్టీ ఎంపీలు గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ అక్రమాల పుట్టగా నిర్ధారణ అయినా చర్యలు తీసుకోవడం లేదని, అలాగే శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని అమిత్ దృష్టికి వారు తీసుకెళ్లారు. ఈ మూడు అంశాలపై తక్షణం జోక్యం చేసుకోవాలని హోంమంత్రి అమిత్ షాను వైఎస్సార్సీపీ ఎంపీలు కోరారు. కేంద్రానికి పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తగినంత భద్రత కల్పించడంలో విఫలమవడంపై పార్టీ ఎంపీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నిన్న జగన్ మోహన్ రెడ్డి దేవరపల్లి పర్యటన సందర్భంగా లక్షలాది మంది ప్రజలు గుమిగూడినప్పటికీ, పోలీసుల మోహరింపు చాలా తక్కువగా ఉందని, ఇది తీవ్రమైన భద్రతా ముప్పును కలిగిస్తోందని వారు హోంమంత్రికి తెలిపారు.

దీనిపై స్పందించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాను దుర్వినియోగం చేశారని వైఎస్సార్సీపీ ఎంపీలు ప్రస్తావించారు. అవినీతి, అవకత ˇవకల కారణంగా అర్హులైన అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోతున్నారని, దీనివల్ల నిరుద్యోగ యువత, విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఎ పునర్వ్యవసీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కందలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు హక్కులను క్రమబద్ధీ కరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు.

ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణెలి కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజి (తరువాయి)

విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది

## తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహించుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడుంటడు. దేహీ దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష.



తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

(మొదటి పేజి (తరువాయి)

సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు.



సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఃూఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

అభ్యుదయం

The Pride of Telugu national daily

శుక్రవారం 7-8-2026

# తెహల్కా ఎడిటర్‌కు పదేళ్ల జైలు

- లైంగిక దాడి కేసులో శిక్ష ఖరారు చేసిన కోర్టు
- రెండువారాల్లోగా - లొంగిపోవాలని ఆదేశం
- రాజకీయంగా తనపై కక్షసాధింపు చేపట్టారన్న తేజ్‌పాల్

ముంబై,ఆగస్ట్6 తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పూ చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం మీడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమూ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్, సురేంద్ర గాడ్లింగ్ లాగానే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురయ్యానని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తెహల్కా చేసిన దర్యాప్తు కథనాల వల్ల కొందరి రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగిందని, అందుకే తనపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు అనంతరం తరుణ్ తేజ్‌పాల్ మీడియాతో మాట్లాడారు. తనపై కొందరు గత 13 ఏళ్లుగా ప్రతీకారంతో రగిలిపోతున్నారని అన్నారు. ఈ కేసులో తనను పదిసార్లు నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసే ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దీనిపై త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, భీమా కోరేగావ్ కేసులో అరెస్టైన సురేంద్ర గాడ్లింగ్ పేర్లను తేజ్‌పాల్ ప్రస్తావించారు. వారిలాగే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, విచారణ సందర్భంగా గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వాదనలు వినిపించారు. బాధితురాలు పలుమార్లు నిరాకరించినప్పటికీ తేజ్‌పాల్ వినలేదని, 'నో అంటే నో' అనే ప్రాథమిక సూత్రాన్నే ఆయన




పట్టించుకోలేదని కోర్టుకు వివరి ంచారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు గరిష్ఠ శిక్ష విధించాలని కోరారు. అయితే, తనకిప్పుడు 62 సంవత్సరాలని, తానూ బాధితుడినేనని నమ్ముతున్నానని కోర్టుకు తేజ్‌పాల్ విన్నవించారు. తనకు భార్య ఉందని, శిక్ష విషయంలో దయచేసి కనికరం చూపాలని కోరారు. విచారణ అనంతరం న్యాయస్థానం తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది. తెహల్కా ఎడిటర్-ఇన్-చీఫ్‌గా తేజ్‌పాల్ ఉన్న సమయంలో బాధితురాలు ఆయన కింద పని చేసిందని, వారి మధ్య అధికార అసమానత స్పష్టంగా ఉందని పేర్కొంది.

## గోవా లైంగిక దాడి కేసు

### తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు

ముంబై,ఆగస్ట్6 2013 నాటి లైంగిక దాడి కేసులో తెహల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికి తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అదీకాక మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్టంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. 2013లో గోవాలోని ఓ రిసార్ట్ వేదికగా తెహల్కా పత్రిక థింక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మ్యాగజైన్ సంపాదకుడు తరుణ్ తేజ్ పాల్ తనపై లైంగిక దాడి చేశాడని సహోద్యోగి ఆరోపించారు. మరికొద్దిసేపట్లో కోర్టు అతడికి శిక్ష విధించనుంది. ఈ నేపథ్యంలో తేజ్‌పాల్ స్పందించారు. తనపై దయ చూపాలని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. తన వయస్సు 62 ఏళ్లని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తాను బాధితుడిని నమ్ముతున్నానని అన్నారు. తనకు భార్య కూడా ఉందని పేర్కొన్నారు. అంతుకు మించి చెప్పడానికి ఏమీ లేదంటూ తేజ్‌పాల్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.

## మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

- తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ
- ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన




న్యూఢిల్లీ,ఆగస్ట్6 ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజ్రీవాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజ్రీవాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజ్రీవాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## తమిళనాట మరోమారు తమిళ్ తాయ్ వాళ్తు' వివాదం

చెన్నై,ఆగస్ట్6(ఆర్ఎన్ఎ): తమిళనాడులో రాష్ట్ర గీతమైన 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలాపన ప్రొటోకాల్ మరోసారి రాజకీయ వివాదానికి దారితీసింది. తిరునెల్వేలిలో జరిగిన మనోన్మణీయం సుందరనార్ యూనివర్సిటీ 33వ స్నాతకోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఎంపీలు ఆరోపించారు. కార్యక్రమంలో ముందుగా 'వందే మాతరం', అనంతరం జాతీయ గీతం, ఆ తర్వాత మూడో స్థానంలో 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలపించడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్ర గీతాన్ని ఈ విధంగా మూడో స్థానంలో ఉంచడం తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా.. ఆ గీత రచయిత సుందరనార్‌ను కూడా అవమానించడమేనని లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, ఎంపీ కార్తి చిదంబరం, చిరుతైగల్ కచ్చి నేత తిరుమావలవన్‌తో పాటు మొత్తం 21 మంది ఎంపీలు గవర్నర్‌కు సంయుక్తంగా లేఖ రాశారు. గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం.. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు', ముగింపులో జాతీయ గీతం ఆలపించాలని వారు డిమాండ్ చేశారు. వరుసగా మూడోసారి ప్రొటోకాల్‌లో మార్పులు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావులేకుండా రాజ్‌భవన్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

## బోనాల వేళ ఈవ్ టీజర్స్ అరెస్ట్

### రగంగంలోకి దిగి పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్,ఆగస్ట్6 బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయాల వద్ద మహిళలను కొందరు వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. మహిళల ఫిర్యాదు ఆధారంగా షీటీమ్స్ రంగంలోకి దిగారు. మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వేధింపులకు గురిచేసిన 678 మంది ఈవ్‌టీజర్లను గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆకతాయిలను కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం పలువురికి శిక్షలు విధించింది.

25 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలను కోర్టు విధించింది. అలాగే 11 మందికి 3 రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,050 జరిమానా విధించింది. మరో 26 మందికి రూ.1,050 చొప్పున జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలంటూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

### ట్రైనీ ఐపిఎస్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు- నేటితో ముగియనున్న పోలీస్ కస్టడీ

హైదరాబాద్,ఆగస్ట్6 ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు కస్టడీ కొనసాగనుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీసీపీ .. అత్తాపూర్ పీఎస్‌కు చేరుకున్నారు. కృష్ణారెడ్డిని డీసీపీ పర్యవేక్షణలో సీఐ జ్యోత్స్న విచారిస్తున్నారు. కస్టడీలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణలో కీలక ఆధారాలు సేకరించే దిశగా పోలీసులు దృష్టి సారించారు. ప్రధానంగా మిస్సైన మొబైల్ ఫోన్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఉదయ్ కృష్ణారెడ్డి రెండో మొబైల్ పైన ఆరా తీస్తున్నారు. మిస్సైన రెండో మొబైల్ దొరికినట్లయితే మరికొన్ని కీలక అంశాలు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉదయ్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు.

హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిని గత నెల 28న పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు

కస్టడీకి ఇవ్వాలంటూ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అధికారులు ఉప్పరపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రెండు రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉదయ్ కృష్ణారెడ్డిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌తో పరిచయం, లైంగిక వేధింపులు, తదితర అంశాలపై పోలీసుల విచారణ కొనసాగనుంది.

## కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు




హైదరాబాద్,ఆగస్ట్6 తెలంగాణలో తెల్లరే షన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

## రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

### వేగంగా కారు డివైదర్‌నుఢీకొనడంతో ప్రమాదం

లక్నో,ఆగస్ట్6 ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళు ్తండగా.. ఝాన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జ య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు మహమ్మద్ ఉమర్, మహమ్మద్ అలీ ఇతర కేసుల్లో జైల్లో ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య కుట్రలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అతీక్ భార్య పర్వీన్ పరారీలో ఉంది. ఇప్పుడు అబన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకప్పుడు ఈ గ్యాంగ్‌స్టర్ కుటుంబం తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను నియంత్రించింది.

## నీట్ శిక్షణ విద్యార్థి బలవన్మరణం

### హైదరాబాద్ బేగంపేటకు చెందిన వైష్ణవిగా గుర్తింపు

విజయవాడ,ఆగస్ట్6 కృష్ణా జిల్లాలోని కానూరులో విషాదం చోటు చేసుకుంది. నీట్ శిక్షణ పొందుతున్న హైదరాబాద్ యువతి వైష్ణవి(19) బలవన్మరణానికి పాల్పడింది. హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన వైష్ణవి నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ కోసం కృష్ణా జిల్లాలోని శ్రీ భారతి ఇన్‌స్టిట్యూట్‌లో చేరింది. మూడు వారాల కిందటే అక్కడకు వచ్చిన వైష్ణవి.. కుటుంబానికి దూరంగా ఉండలేకపోయింది. ఇంత దూరంలో ఉండి చదవలేనంటూ తల్లిదండ్రులకు ఫోన్ చేసిన తన బాధను చెప్పుకుంది. అయితే బిడ్డ భవిష్యత్తు బాగుండాలని భావించిన తల్లిదండ్రులు.. వైష్ణవికి సర్దిచెప్పారు. ఇంతలోనే తాను ఉంటున్న హాస్టల్ గదిలో యువతి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువతి మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేయడంతో వారంతా హుటాహుటిన కృష్ణాజిల్లాకు చేరుకున్నారు. చదువు కోసం వెళ్లిన తమ బిడ్డ ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అయితే, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పదవుల భర్తీలో కాంగ్రెస్ తీరు సరిగా లేదు

హైదరాబాద్,ఆగస్ట్6: పదవుల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ఎమ్మెల్సీ కోదండరాం పెదవి విరిచారు. పదవుల భర్తీ ఆలస్యం చేయడం వల్ల కలిగే ప్రయోజనం లేదన్నారు. గురువారం హైదరాబాద్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థులు, నిరుద్యోగుల అంశంలో బీఆర్ఎస్ హయాంలో కంటే ఈ ప్రభుత్వంలో స్పందన బాగుందని రేవంత్ రెడ్డి సర్కారును ప్రశంసించారు. ప్రభుత్వంలో తమ భాగస్వామ్యంపై సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. మాకు ఎమ్మెల్సీ, కార్పోరేషన్ చైర్మన్లు ఇస్తామన్నారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ అంశంపై చర్చిస్తున్నామని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వంతో చర్చిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ వైఖరితో ఈ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ సర్ అని విద్యార్థులే ప్రకటించుకున్నారని ఎమ్మెల్సీ కోదండరాం వివరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విజయమే లక్ష్యం..

## బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతం

అభ్యుదయం -మైలార్‌దేవ్‌పల్లి (ఆగస్టు 06): రంగారెడ్డి--మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై మైలార్‌దేవ్‌పల్లిలో విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసుకునే అవకాశం లభించిందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో పలు ప్రాంతాల్లో నమోదైన అనర్హమైన,




నకిలీ ఓట్లను గుర్తించి తొలగించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడిందని తెలిపారు. రా స్థాయిలో పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సమష్టిగా సహకరిస్తే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలకు మరింత ఉత్సాహంతో సిద్ధం కావచ్చన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహిస్తున్న బూత్ స్థాయి ఏజెంట్లకు పార్టీ పూర్తి అండగా నిలవాలని బండి రమేష్ కోరారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాను పరిశీలించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు ఉండేలా, అనర్హులైన ఓట్లను గుర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు

-- రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన పోలీసులు..






పుట్టపరిఆగస్టు 7:జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, వేగంగా డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. అలాగే, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు పోలీసులకు సహకరించి రోడ్డు భద్రతకు తోడ్పడాలని పోలీసు అధికారులు కోరారు.

# రాష్ట్రంలో డీఎస్సీ నియామకాల ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు



ఓడి చెరువు

రాష్ట్రంలో డీఎస్సీ నియామకాల ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాట మాడుతున్న ప్రభుత్వ వైఖరిని ప్రజలు క్షమించరని డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ నియామకాలలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మి రెడ్డి, వైసీపీ యువ నాయకులు భాను ప్రకాశ్ మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలు, పారదర్శకతపై వ్యక్తమవుతున్న సందేహాలు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువతలో తీవ్ర ఆందోళనకు కారణ మయ్యాయని పేర్కొన్నారు. ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సంవత్సరాల తరబడి కష్టపడి చదివిన అభ్యర్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, పారదర్శక నియామకాల పేరుతో అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. యువతను ఆశలతో నిలబెట్టి చివరకు అనిశ్చితిలోకి నెట్టడం అత్యంత బాధ్యతా రాహిత్యమని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల వ్యవహారంపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మొత్తం నియామక ప్రక్రియపై స్వతంత్ర, సమగ్ర, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని ఆమె డిమాండ్ చేశారు. విచారణలో తప్పులు చేసిన అధికారులు లేదా ఇతర బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్సీ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. యువతలో నెలకొన్న అనుమానాలను తొలగించడానికి ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని, కేవలం ప్రకటనలతో సరిపెట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత గొంతును వినకుండా కాలయాపన చేస్తే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, యువతకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోదని స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్ష సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యకుడు కోళ్ళ కృష్ణ రెడ్డి, మైనారిటీ మండల అధ్యకుడు బాబాజాన్ మండలంలోనివైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పట్టాదారు పాస్ పుస్తకాలపై క్యూ ఆర్ కోడ్ ద్వారా భూభద్రత

- వేపరాల గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాల ప్రంపిణీ
- పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్




గాండ్లపెంట, ఆగస్టు 6:

శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం వేపరాల గ్రామంలో గురువారం నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన రైతులకు ఆయన స్వయంగా పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. భూ వివాదాలకు తావులేకుండా అత్యంత పారదర్శకత, భద్రతా ప్రమాణాలతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పాస్ పుస్తకంలో ఉండే ాు= కోడ్‌ను ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా, ఆ సమయానికి సంబంధిత భూమి ఎవరి పేరు మీద ఉందో పూర్తి వివరాలను తక్షణమే తెలుసుకోవచ్చు. ఒకవేళ యజమానులు వేరే ప్రాంతాల్లో ఉన్నా, తమ భూమి వివరాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవచ్చని, దీనివల్ల అక్రమ నమోదులను అడ్డుకోవచ్చని తెలిపారు. ఈ పాస్ పుస్తకాలలో ఉన్న సెక్యూరిటీ ఫీచర్ల వల్ల నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించడం సాధ్యపడదని స్పష్టం చేశారు. గ్రామాలు, మండలాల్లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను రాబోయే 1-2 నెలల్లో పూర్తిగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ కలావతి, స్థానిక తహశీల్దార్ నరసింహులు ,ఎంపిడిఓ,రెవెన్యూ ఆర్.ఐ, విలేజ్ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండి రైతన్న మీకోసం




పుట్టపర్తి,

జిల్లాలో రైతన్న మీకోసం రైతు సేవ కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామంలో కూడా ప్రారంభమవుతుందని జిల్లా వ్యవసాయ సంచాలకులు జి కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న ఎల్ నినో పరిస్థితులు దానికి అధిగమించడానికి చేపట్టవలసిన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు

ముఖ్యంగా ప్రస్తుతం రైతులు వేసినటువంటి పంటల పరిస్థితి వాటిని కాపాడుకోవడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు, ఇంతవరకు పంట వేయని పొలాలు సందర్శించి వాటిలో వేసుకోవడానికి అనువైన పంటలను సూచించడం, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించడం, రైతులకి కావలసినటు వంటి సలహాలు సూచనలు ఇవ్వడం తో పాటు రైతు కు ప్రతి యొక్క సర్వే నంబర్ లో ఉన్నటువంటి పొలాలను సందర్శించి సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రస్తుతం ఉన్న ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కోవడానికి సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది.

# అన్నా క్యాంటీన్లు, తాగునీరు, పారిశుద్ధ్య సేవలపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష : జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి ఆగస్టు 6:ాఘున వ్యర్థాల నిర్వహణ సంబంధించి పలు మౌలిక సదుపాయాలు, ప్రజా సేవల పురోగతిపై మునిసిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్లలో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రజల నుండి 85% పైగా సానుకూల స్పందన రావడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మడకశిర (100%), హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి (100%) స్థానాల్లో ఉత్తమ సేవలు అందుతుండగా, పుట్టపర్తి,ఏనుములపల్లి లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రవర్తన మరియు నిర్ణీత వేళలకు క్యాంటీన్లు తెరవడంపై ఏకాగ్రత చూపాలని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నాణ్యత సగటున 66.72% ఉందన్నారు. ధర్మవరం (77.78%) లో మెరుగ్గా ఉన్నప్పటికీ, మడకశిర (35%), పుట్టపర్తి, హిందూపురం ప్రాంతాల్లో నీటి నాణ్యత, సరఫరా వేళలపై వస్తున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మునిసిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ వర్కర్లు ప్రతిరోజూ ఇళ్ల నుండి చెత్తను సేకరించే ప్రక్రియ జిల్లాలో 62% సానుకూలంగా ఉంది. హిందూపూర్ (67.87%), పెనుకొండ (61.25%) ప్రాంతాల్లో మెరుగ్గా పనిచేస్తుండగా, మిగిలిన ప్రాంతాల్లో వంద శాతం సాధించాలని పేర్కొన్నారు. పరిసరాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగించడం మరియు మురికికాల్వల పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రధాన వీధులు, కాలనీలలో వీధిదీపాల నిర్వహణపై కొన్ని ప్రాంతాలలో (సాయినగర్, జండవేపమాను, కుటగుళ్ళ మొదలైనవి)



ప్రతికూల స్పందన ఎక్కువ ఉందన్నారు. వెలగని వీధి దీపాలను గుర్తించి, తక్షణమే కొత్త బల్బులు లేదా ఎల్ ని నో లు అమర్చి సమస్యను 24-48 గంటల్లో పరిష్కరించాలని విద్యుత్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.

# 2027 వన్డే ప్రపంచకప్ షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ



## ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 వరకు మ్యాచ్ లు

వచ్చే ఏడాది సౌతాఫ్రికా వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక 2027 వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్‌కు సంబంధించి ఐసీసీ ఒక కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ టోర్నీకి అర్హత సాధించేందుకు నిర్వహించే క్వాలిఫైయర్స్ మ్యాచ్‌ల తేదీలను ఐసీసీ అధికారికంగా ప్రకటించింది. 10 జట్లు పాల్గొనే ఈ క్వాలిఫైయర్ రౌండ్ 2027 ఫిబ్రవరి 22 నుంచి మార్చి 23 మధ్య జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లను ఏ దేశంలో లేదా ఏ వేదికల్లో నిర్వహిస్తారనే దానిపై ఐసీసీ ఇంకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.ఈసారి జరగబోయే వన్డే ప్రపంచకప్‌ను ఐసీసీ సరికొత్త ఫార్మాట్‌లో నిర్వహించబోతోంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 14 జట్లు పోటీపడనున్నాయి. క్వాలిఫైయర్‌లో గెలిచిన టాప్ టీమ్ నేరుగా ఈ 14 జట్ల ప్రధాన గ్రూప్‌లో చోటు దక్కించుకుంటుంది. ఇక క్వాలిఫైయర్స్ పాయింట్ల పట్టికలో రెండు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్ల మధ్య సూపర్ సిరీస్ పోరు జరుగుతుంది. ఇది ప్రపంచకప్ మొదటి రౌండ్‌గా పరిగణించబడుతుంది. ఈ రౌండ్‌లో విజయం సాధించిన జట్లు ఆ తర్వాత టాప్-12 లోకి అడుగుపెడతాయి. ఈసారి వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్ మూడు ఆఫ్రికన్ దేశాల ఉమ్మడి ఆతిథ్యంలో జరగనుంది. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు కలిసి ఈ టోర్నీని నిర్వహించనున్నాయి. టోర్నీలోని మొత్తం మ్యాచ్‌లను 12 వేర్వేరు స్టేడియంలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో అత్యధికంగా 8 వేదికలు సౌతాఫ్రికాలోనే ఉన్నాయి. మిగిలిన వాటిలో 3 వేదికలు జింబాబ్వేలో, 1 వేదిక నమీబియాలో ఉన్నాయి. మెయిన్ ప్రపంచకప్ మ్యాచ్‌లు 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు జరగనున్నాయి. క్వాలిఫైయర్ రౌండ్‌లో మొత్తం 10 జట్లు పాల్గొంటాయి. సెప్టెంబర్ 30, 2026 నాటికి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో చివరన ఉండే రెండు ఫుల్ మెంబర్ జట్లు (ఆతిథ్య దేశాలైన సౌతాఫ్రికా, జింబాబ్వేలు మినహా) ఈ క్వాలిఫైయర్‌లో ఆడాల్సి ఉంటుంది. వీరితో పాటు సిడబ్ల్యూసి లీగ్ 2లో టాప్-4 లో నిలిచిన జట్లు, అలాగే వరల్డ్ కప్ క్వాలిఫైయర్ ప్లేఆఫ్స్?లో టాప్-4 లో నిలిచిన జట్లు కలసి మొత్తం 10 జట్లు ఈ క్వాలిఫైయర్స్ లో తలపడతాయి.

త 2023 వన్డే ప్రపంచకప్‌లో క్వాలిఫైయర్ రౌండ్‌లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించిన మాజీ ఛాంపియన్ వెస్టిండీస్‌కు మళ్లీ అలాంటి పరిస్థితే ఎదురయ్యేలా కనిపిస్తోంది. ప్రస్తుతం వన్డే ర్యాంకింగ్స్‌లో విండీస్ 10వ స్థానంలో ఉంది. సెప్టెంబర్ 30 కట్-ఆఫ్ తేదీకి ముందు కరేబియన్ జట్టు కేవలం 2 వన్డేలు మాత్రమే ఆడనుంది (అవి భారత్‌తో జరగనున్నాయి). అటు అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ మధ్య జరిగే వన్డే సిరీస్ ఫలితాలు కూడా వెస్టిండీస్ భవిష్యత్తును శాసిస్తాయి. ఐర్లాండ్ 4-1 లేదా 5-0 తో గెలిచి, వెస్టిండీస్ భారత్‌పై రెండు వన్డేల్లోనూ విజయం సాధిస్తేనే కరేబియన్ జట్టు నేరుగా టాప్-8 కి చేరుకునే అవకాశం ఉంటుంది.

# చరిత్ర సృష్టించిన పాక్ ఆటగాడు అబ్దుల్లా షఫీక్




క్వీన్స్ పార్క్ ఓవల్ మైదానంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు అత్యంత బలమైన స్థితికి చేరుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ అబ్దుల్లా షఫీక్ అద్భుతమైన డబుల్ సెంచరీకి చేరువగా వెళ్లి 160 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చరిత్ర సృష్టించాడు. అతని వీరోచిత ఇన్నింగ్స్ కారణంగా పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 60 పరుగుల స్వల్ప ఆధిక్యంతో 6 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడింది.కరేబియన్ గడ్డపై వెస్టిండీస్‌పై టెస్టుల్లో 150 కంటే ఎక్కువ పరుగులు సాధించి ఏకంగా 49 ఏళ్ల క్రితం నాటి రికార్డును అబ్దుల్లా షఫీక్ తిరగరాశాడు. చివరిసారిగా 1977లో పాకిస్థాన్ దిగ్గజ ఆటగాడు మాజిద్ ఖాన్ విండీస్ గడ్డపై 167 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత ఇన్ని సంవత్సరాలకు అబ్దుల్లా షఫీక్ మాత్రమే మళ్లీ ఈ ఘనత సాధించాడు. కరేబియన్ గడ్డపై వెస్టిండీస్‌పై 150 ప్లస్ పరుగులు చేసిన ఐదవ పాకిస్థాన్ బ్యాటర్‌గా షఫీక్ రికార్డుల్లోకెక్కాడు. ఇక 1958లో హనీఫ్ మహమ్మద్ సాధించిన 337 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఇప్పటికీ ఇక్కడ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా ఉంది.పాకిస్థాన్ ఇన్నింగ్స్ ప్రారంభంలో ఓపెనర్లు అజాన్ అవైస్ (55), ఇమామ్ ఉల్ హక్ (14) కలసి 98 పరుగులు జోడించి అవుట్ అయ్యారు. మూడో వికెట్‌కు బ్యాటింగ్‌కు వచ్చిన అబ్దుల్లా షఫీక్, కెప్టెన్ బాబర్ ఆజమ్‌తో కలిసి కొండంత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 183 పరుగులు జోడించారు. కెప్టెన్ బాబర్ ఆజం ఎంతో నిలకడగా ఆడి సెంచరీ దిశగా సాగినప్పటికీ, బ్రాండన్ కింగ్ వేసిన అద్భుతమైన త్రోకి 88 పరుగుల వద్ద రనౌట్ అయ్యాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా అబ్దుల్లా షఫీక్ చివరి వరకు నిలబడి 160 రన్లతో పాకిస్థాన్‌ను 387 పరుగుల మార్కుకు చేర్చాడు.ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 344 పరుగులకు ఆలౌట్ అయింది. జస్టిన్ గ్రీవ్స్ (73), రోస్టన్ చేజ్ (70) ల హాఫ్ సెంచరీలతో విండీస్ ఆ మాత్రం స్కోరైనా సాధించగలిగింది. పాకిస్థాన్ బౌలర్లలో సజిద్ ఖాన్ అత్యధికంగా 4 వికెట్లు తీసి విండీస్ నడుం విరగ్గొట్టగా, మహమ్మద్ అలీ, ఉబైద్ షా, అలీ ఉస్మాన్ తలా 2 వికెట్లు తీసి ఆకట్టుకున్నారు.పాకిస్థాన్ సాధించిన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ ఆటగాళ్లు పాక్ బౌలర్ల ధాటికి నిలవలేకపోయారు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ 6 వికెట్ల నష్టానికి కేవలం 103 పరుగులు మాత్రమే చేసింది. ప్రస్తుతం విండీస్ చేతిలో 4 వికెట్లు మాత్రమే ఉండగా, కేవలం 60 పరుగుల స్వల్ప ఆధిక్యంలో ఉండి ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్‌ను గెలిచి రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1 తో సమం చేసే అవకాశాన్ని పాకిస్థాన్ చేజిక్కించుకుంది.

## రోహిత్ తనంతట తాను వైదొలిగే ప్రసక్తే లేదు

### రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై మహమ్మద్ కైఫ్ వ్యాఖ్యలు




భారత వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ అంశంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ తనంతట తానుగా క్రికెట్ నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని, ఒకవేళ అతన్ని తొలగించాలనుకుంటే సెలెక్టర్లే ఆ పని చేయాలని నేరుగా సవాలు విసిరాడు. 2027 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడా లేదా అనే దానిపై బోర్డు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ప్రకటన చేయకపోవడంపై కైఫ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు.సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియాల వేదికగా జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడతాడా లేదా అనే ప్రశ్న అభిమానులతో పాటు విశ్లేషకులను కూడా వేధిస్తోంది. జులై 19న ఆడే మ్యాచే రోహిత్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అంటూ వచ్చిన వార్తలను బిసిసిఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఖండించినప్పటికీ, రోహిత్ భవిష్యత్తుపై మాత్రం మేనేజ్‌మెంట్ నుంచి ఎలాంటి అధికారిక హామీ లభించలేదు. దీనిపై కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ "రోహిత్‌కు నచ్చినట్లు ఆడే స్వేచ్ఛ ఇచ్చామని చెబుతున్న కోచ్‌లు, అతను 2027 వరల్డ్ కప్ ప్లాన్స్‌లో ఉన్నాడో లేదో స్పష్టంగా ఎందుకు చెప్పడం లేదు?" అని నిలదీశాడు.గతంలో లార్డ్స్ మైదానంలో జులై 19న జరిగే వన్డేనే రోహిత్‌కు చివరిదని ప్రచారం జరిగింది. కానీ ఆ వార్తలను బీసీసీఐ ఖండించడమే కాకుండా, ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ కేవలం 84 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 138 పరుగులతో విరవిరుచుకుపడ్డాడు. ఇది అతనికి వన్డేల్లో 34వ సెంచరీ కాగా, 2026 సంవత్సరంలో తొలి సెంచరీ. భారత్ ఆ మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ రోహిత్ బ్యాటింగ్‌తో విమర్శకుల నోళ్లు మూయించాడు. బోర్డు జోక్యం చేసుకోవడం, రోహిత్ సెంచరీ బాదడం వల్ల ఆ సమయంలో పెద్ద వివాదం తప్పిందని కైఫ్ పేర్కొన్నాడు.జట్టు మేనేజ్‌మెంట్, బీసీసీఐ పబ్లిక్‌గా సరైన ప్రకటన చేయకపోవడం వల్లే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఆటగాడి ఫామ్‌లో హెచ్చుతగ్గులు సహజమని, బోర్డు రోహిత్‌కు పూర్తి మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నాడు. బయట ఉన్నవారికి లోపల ఏం జరుగుతుందో పూర్తిగా తెలియకపోయినా, రోహిత్ శర్మ మాత్రం తనను ఎవరూ తప్పించలేరని, ఒకవేళ వెళ్లాలనుకుంటే ఆ నిర్ణయం తన చేతుల్లోనే ఉంచుకోవాలని భావిస్తున్నాడని కైఫ్ స్పష్టం చేశాడు. రోహిత్ శర్మను వన్డే జట్టులో కొనసాగించాలా వద్దా అనే విషయమై సెలెక్టర్ల మధ్య కూడా లోపల మంతనాలు జరుగుతున్నాయని, ఇంకా ఎలాంటి ఆఖరి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. రాబోయే పర్యటనలు, సిరీస్‌ల ఆధారంగా బీసీసీఐ రోహిత్ శర్మ విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

## భారత చీఫ్ సెలెక్టర్‌గా వీవీఎస్ లక్ష్మణ్!?

### అజిత్ అగార్కర్‌పై వేటుపడే అవకాశం



భారత క్రికెట్ పురుషుల సెలెక్షన్ కమిటీ చీఫ్ సెలెక్టర్‌గా మళ్లీ తెలుగు వ్యక్తి బాధ్యతలు చేపట్ట బోతు న్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. టీమిండియా దిగ్గజ క్రికెటర్, తెలుగు తేజం, సొగసరి బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్ చీఫ్ సెలెక్టర్ పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది .టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో ప్రస్తుత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై వేటు పడే అవకాశం ఉంది. అతని కాంట్రాక్ట్‌ను పొడిగించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదని ఓ సీనియర్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ సోషల్ మీడియా వేదికగా ఓ కథనాన్ని రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. 'భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవి ప్రమాదంలో పడింది. అతన్ని కొనసాగించేందుకు బీసీసీఐ సుముఖంగా లేదు. భారత నయా చీఫ్ సెలెక్టర్ పదవి రేసులో వీవీఎస్ లక్ష్మణ్ ముందంజలో ఉన్నారు. వీవీఎస్ లక్ష్మణ్ ఎంట్రీతో అజిత్ అగార్కర్‌కు ఉద్వాసన తప్పేలా లేదు. ప్రస్తుతం ఈ వ్యవహారం చర్చల దశలోనే ఉంది. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వ సభ్య సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. లక్ష్మణ్ చీఫ్ సెలెక్టర్‌గా ఉంటే అతని మాటలకు విలువ ఉంటుందని, రోహిత్, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్లు కూడా అతని సలహాలు పాటిస్తారని బీసీసీఐ అధికారులు భావిస్తున్నారు. ఇటీవల టీమ్ సెలెక్షన్ విషయంలో అగార్కర్ తీసుకున్న కొన్ని నిర్ణయాలపై ప్రశ్నలు తలెత్తాయి. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని అగార్కర్‌ను కొనసాగించాలా? లేక లక్ష్మణ్‌ను తీసుకురావాలా?అనేది బీసీసీఐ బేరిజు వేస్తోంది. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ఫలితంపైనే ఈ నిర్ణయం ఆధారపడి ఉంది. ఒకవేళ భారత్ ఈ సిరీస్‌ను గెలిస్తే.. అగార్కర్ పదవీకాలం పొడిగించవచ్చు. రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలపై కూడా బీసీసీఐ పెద్దలు ఆగ్రహంగా ఉన్నారు. సెక్రటరీ దేవజిత్ సైకియా వచ్చి వివరణ ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం భారత జట్టును నడిపిస్తున్న వారికి రోహిత్ శర్మ జట్టులో కొనసాగడం ఇష్టం లేదు.ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఎదురైన ఓటములపై ఇప్పటివరకు సమీక్షా సమావేశం జరగలేదు. ఇంగ్లండ్ పర్యటన తర్వాతే ఈ రివ్యూ మీటింగ్ జరగాల్సింది. కానీ దేజిత్ సైకియా అనారోగ్యం కారణంగా ఈ సమీక్ష సమావేశం జరగలేదని బోర్డు వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ సమావేశం జరగనుంది. గంభీర్.. ఆన్‌లైన్ వేదికగా ఈ మీటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది.'అని అభిషేక్ త్రిపాఠి అనే స్పోర్ట్స్ జర్నలిస్ట్ తన కథనంలో రాసుకొచ్చాడు.2023 జూలైలో భారత చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అజిత్ అగార్కర్ పదవి కాలం ఈ ఏడాది సెప్టెంబర్‌లో ముగియనుంది. టీమిండియా సపోర్ట్ స్టాఫ్ మెంబర్స్ టీ దిలీప్, ర్యాన్ టెన్ డస్కాటే తరహాలో అజిత్ అగార్కర్‌పై బీసీసీఐ వేటు వేస్తుందా? లేక కొనసాగిస్తుందా? అనేది చూడాలి. తెలుగు రాష్ట్రాల నుంచి ఎమ్మెస్కే ప్రసాద్ చివరిసారిగా భారత చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించారు.

## సంపాదకీయం

# ప్రజా సమస్యలపై శ్రద్ధపెట్టని పార్లమెంటు !

పార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబుడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సన విషయాలను ఈ పద్దతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకఢ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు.

# విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

### కొత్త బిల్లుతో దేశంలో సేవాకార్యక్రమాలకు గండి- కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్



న్యూఢిల్లీ,ఆగస్ట్6

దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు.

కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్ట్‌లు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు. ఈ సంస్థలు స్థానిక విరాళాలతో పాటు విదేశీ నిధుల ద్వారా ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల పేరుతో ఈ సంస్థలను వేధించడం, ఆస్తులను జప్తు చేయడం వల్ల చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కఠినమైన నిబంధనల వల్ల విదేశీ నిధులు 87 శాతం మేర తగ్గిపోయి వేలాది సేవా సంస్థలు మూతపడ్డాయని, ఇప్పుడు తెస్తున్న ఈ కొత్త బిల్లు వాటిని శాశ్వతంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని థరూర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల కోట్లాది మంది పేదలకు అందుతున్న వైద్య, విద్య సేవలు నిలిచిపోతాయని హెచ్చరించారు.

# సుందరగిరిలో రోడ్డు విస్తరణ పనులు

### హైకోర్టులో ఇళ్లు కోల్పోతున్న బాధితుల పిటిషన్

### స్టేటస్ కో విధించిన హైకోర్టు

కరీంనగర్,ఆగస్ట్6

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బాధిత కుటుంబాలు బైపాస్ నుండి రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా బాధిత కుటుంబాలకు యథాస్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ హైకోర్టు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మొదటి విడతగా హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సుందరగిరిలో బాధితులు 11 మంది దాఖలు చేసిన రెట్ పిటిషన్ పై ఆగస్టు 4న విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నంద 11 మందికి చెందిన ఆస్తులపై ప్రస్తుతం ఉన్న పరిస్థితి కొనసాగించాలని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిటిషన్ దారులకు హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు ఎలాంటి అధికారాలు ఉన్నాయని, గ్రామ ప్రజలకు నోటీసులు జారీ చేశారని, అధికారులు చట్టపరమైన

పక్రియ అనుసరించకుండా అభ్యంతరాలను పరిగణంలోకి తీసుకోకుండా భవిష్యత్‌లో నాలుగు వరసలు, ఆరు వరుసల రహదారి నిర్మాణం బైపాస్ ద్వారా రోడ్డు నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచన లేకుండా నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు విస్తరణ పేరుతో ఆస్తులపై చర్యకు సిద్ధమవుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు పిటిషన్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా పడింది.

# తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష

రామగుండం,ఆగస్ట్6 తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని రామగుండం నగర పాలక మేయర్ మహంకాళి స్వామి అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలోని నాలుగో డివిజన్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో 4,5,6,7 డివిజన్ల అంగన్వాడీ కేంద్రాల తల్లిపాల వారోత్సవాలను ఒకే వేదికపై నిర్వహించారు. చిన్నారులకు అక్షరభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమనీ, తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభ్యమయ్యే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం,

భవిష్యత్ కోసం ప్రతీ కుటుంబం తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంకణాల మౌనిక రాజు, మంజుల, శ్రీవాణి, రజిత, అరుణ, రాజలక్ష్మి, సరోజ, నర్మద, స్వరూప, ఆశ వర్కర్లు, అధిక సంఖ్యలో గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్,ఆగస్ట్6

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# నకిలీ ఎన్‌వోసిలపై కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్,ఆగస్ట్6

ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## అరుణాచల్ ప్రదేశ్‌లో

# భూప్రకంపనలు

ఇటానగర్,ఆగస్ట్6

అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో మీటర్ల దూరంలో.. 11 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. అయితే ఈ భూకంపానికి ముందు మూడు చిన్న ప్రకంపనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. అవి ఉదయం 3.40 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో 2.8 తీవ్రతతో ఒకటి.. దీని తర్వాత 3.55 గంటలకు 3.2 తీవ్రతతో మరొకటి వచ్చిందని వివరించింది. అలాగే ఉదయం 4.34 గంటలకు 2.8 తీవ్రతో ఇంకొకటి వచ్చిందని తెలిపింది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. రోవైపు ఇదే రాష్ట్రంలోని షి యోమి జిల్లాలో బుధవారం భూకంపం సంభవించింది. ఇది 5.0 తీవ్రతతో వచ్చింది. ఈ జిల్లాకు ఈశాన్యంగా 60 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. ఇక్కడ కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతం భూకంపం జోన్‌లో ఉన్న సంగతి తెలిసిందే.

## భారత్‌లో అత్యంత ఆకర్షణీయ ఎంప్లాయర్ బ్రాండ్ గూగుల్




న్యూఢిల్లీ: మన దేశంలో అత్యంత ఆకర్షణీయమైన ఎంప్లాయర్ బ్రాండ్‌గా గూగుల్ నిలిచింది. ఈ కంపెనీ తర్వాత రెండో స్థానంలో టాటా గ్రూప్, మూడో స్థానంలో అమెజాన్ నిలిచాయి. ఈ మేరకు బుధవారం రాండ్‌స్టడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ (ఆర్ఈబీఆర్) 2026 నివేదిక వెలువడింది. 34 మార్కెట్లలోని 1.75 లక్షల మందికి పైగా, భారత్‌లోని దాదాపు 3,500 మంది నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. దీని ప్రకారం.. 46 శాతం మంది భారతీయ ఉద్యోగులు వచ్చే ఆరు నెలల్లో ఉద్యోగం మారాలనుకుంటున్నారు. 32 శాతం మంది గత ఆరు నెలల్లో తమ సంస్థను మార్చుకున్నారు. భారతీయ ఉద్యోగులు ప్రధానంగా పని-వ్యక్తిగత జీవిత సమతుల్యత, సమాన అవకాశాలు, కెరీర్‌లో ఎదుగుదల, ఆకర్షణీయమైన జీతభత్యాలు, సంస్థకున్న మంచి పేరు వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు సర్వే ప్రకారం వెల్లడైంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షిస్తూ భారత్ ఆర్థికంగా మరింత బలపడుతున్నందున ఉద్యోగుల అవసరాలకు అనుగుణంగా తమ టాలెంట్ వ్యూహాలను మార్చుకునే సంస్థలే ఉద్యోగులను ఆకర్షించడంలో, వారిని నిలుపుకోవడంలో ముందుంటాయని రాండ్‌స్టడ్ ఇండియా ఎండీ నారాయణ్ అయ్యర్ పేర్కొన్నారు.

## ఏప్రిల్‌లో ప్లాస్టిక్ నోట్ల విడుదల!




ముంబై: దీర్ఘకాలం మన్నే పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లను వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం (2027 ఏప్రిల్)లో మార్కెట్లోకి ప్రవేశపెట్టనున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం తెలిపారు. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల ప్రకటన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టుగా రూ.10, రూ.20 ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ఆర్‌బీఐ మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఈ ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా మరిన్ని డినామినేషన్లలో ప్లాస్టిక్ కరెన్సీని ముద్రించాలా..? వద్దా..? అని నిర్ణయం తీసుకోనున్నట్లు గవర్నర్ చెప్పారు. ప్రస్తుతం చలామణి లో ఉన్న పేపర్ నోట్లను పూర్తిగా ప్లాస్టిక్ కరెన్సీతో భర్తీ చేసే ప్రతిపాదనేమీ లేదని మల్హోత్రా స్పష్టం చేశారు. కాగితం నోట్లతో పాటు ప్లాస్టిక్ నోట్లూ చెల్లుబాటవుతాయన్నారు. ఒక్కో డినామినేషన్‌లో 100 కోట్ల చొప్పున మొత్తం 200 కోట్ల రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లను ముద్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్‌బీఐకి అనుమతిచ్చింది.

ప్లాస్టిక్ నోట్ల ముద్రణకు రెండు లక్ష్యాలు

ఇవి దీర్ఘకాలం మన్నుతాయి. ముఖ్యంగా చిన్న డినామినేషన్ కరెన్సీ నోట్లు అధికంగా చేతులు మారుతుంటాయి. కాబట్టి వాటి జీవిత కాలం కూడా తక్కువే. పలు దేశాల్లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు 30 ఏళ్లకు పైగా చలామణిలో ఉన్నాయి. వాటి జీవిత కాలం చాలా ఎక్కువ. పేపర్ నోట్లతో పోలిస్తే రెండు నుంచి నాలుగు రెట్ల కాలం మన్నుతాయి.

ఆర్థిక వ్యవస్థ పరిమాణం గణనీయంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఇవి మార్కెట్లోని నోట్ల సామర్థ్యాన్ని కూడా పెంచుతాయి.

పదేళ్లలో రూ.50 లక్షల కోట్ల నోట్ల ఉపసంహరణ

గడిచిన దశాబ్ద కాలంలో దాదాపు రూ.50 లక్షల కోట్ల విలువైన చిరిగిన, పాడైన కరెన్సీ నోట్లను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ప్లాస్టిక్ నోట్ల ప్రవేశంతో ఇది తగ్గనుంది. ఎందుకంటే, 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి ఆర్‌బీఐ జారీ చేసిన ప్రతి 100 కొత్త నోట్లకు గాను మార్కెట్ నుంచి 71 పాడైన నోట్లను వెనక్కి తీసుకుంది.



## హోర్ముజ్ తెరవడంపై ఇరాన్-ఒమన్ చర్చలు..

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గురువారం స్వల్పంగా తగ్గాయి. హోర్ముజ్‌ను తెరవడం గురించి ఇరాన్-ఒమన్ మధ్య కొనసాగుతున్న చర్చలు సానుకూలంగా మారాయి. అలాగే అమెరికా-ఇరాన్ మధ్య కూడా శాంతి ఒప్పందం కుదరవచ్చన్న అంచనాలు పెరగడంతో పెట్టుబడిదారులు సానుకూలంగా స్పందించారు. దీంతో ప్రపంచ చమురు సరఫరాపై ఉన్న ఆందోళనలు కొంత మేర తగ్గాయి ఈ చర్చలు విజయవంతమైతే ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి ద్వారా మళ్లీ సాధారణ స్థాయిలో రవాణా ప్రారంభమయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే మార్కెట్లో పూర్తిస్థాయి నమ్మకం ఇంకా ఏర్పడలేదు. ఒప్పందం ఖరారు కాకపోవడం, ఎర్ర సముద్రం ప్రాంతంలో కొనసాగుతున్న భద్రతా సమస్యలు, హౌతి దాడుల ముప్పు వంటి అంశాలు ఇంకా చమురు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు ( చర్చలు ఫలించి హోర్ముజ్ తెరుచుకుంటే భారత్‌కు చాలా ప్రయోజనం కలుగుతుంది భారత్ తన ముడి చమురు అవసరాల్లో ఎక్కువ భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గితే దిగుమతి వ్యయం తగ్గే అవకాశం ఉంది.

## గర్భధారణ సమయంలో మహిళలు చేపలను తినవచ్చా.. వైద్యులు ఏం చెబుతున్నారు..?



గర్భధారణ అంటే ప్రతి మహిళ జీవితంలో అత్యంత కీలకమైన దశ. ఈ సమయంలో శరీరంలోనే కాకుండా ఆలోచనలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లలో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. తల్లి తీసుకునే ప్రతి ఆహారం ఆమె ఆరోగ్యంతోపాటు గర్భంలో పెరుగుతున్న శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుంది. అందుకే గర్భిణులు పోషకాహారం తీసుకోవడంతోపాటు, కొన్ని ఆహార పదార్థాలను పూర్తిగా దూరంగా ఉంచాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి ఆహారాల గురించి వారు వివరిస్తున్నారు. గర్భిణులు అధికంగా మెర్క్యురీ (పాదరసం) ఉండే చేపలను తినకూడదు. మెర్క్యురీ శరీరానికి విషపూరితమైన లోహం. ఇది గర్భంలోని శిశువు మెదడు, నాడీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. షార్క్, ట్యూనా, కింగ్ మాకెరెల్, స్వోర్డ్ ఫిష్ వంటి చేపల్లో మెర్క్యురీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని గర్భధారణ సమయంలో వీలైనంత వరకు నివారించడం మంచిది. అలాగే పచ్చి చేపలతో తయారు చేసే సుషీ వంటి ఆహారాలను కూడా తీసుకోకూడదు. అయితే మెర్క్యురీ తక్కువగా ఉండే చేపలు ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలకు మంచి మూలం కావడంతో వైద్యుల సూచన మేరకు మితంగా తీసుకోవచ్చు.

కెఫీన్ ఉండే పానీయాలు..

కాఫీ, ఎనర్జీ డ్రింక్స్, కొన్ని రకాల శీతల పానీయాల్లో కెఫీన్ అధికంగా ఉంటుంది. గర్భిణులు కెఫీన్‌ను అధిక మోతాదులో తీసుకోవడం మంచిది కాదు. కెఫీన్ సులభంగా ప్లాసెంటా ద్వారా గర్భంలోని శిశువుకు చేరుతుంది. దీంతో శిశువు ఎదుగుదలపై ప్రభావం పడటంతోపాటు పుట్టినప్పుడు తక్కువ బరువుతో జన్మించే ప్రమాదం పెరుగుతుంది. మైదాతో తయారయ్యే ప్రాసెస్డ్ జంక్ ఫుడ్, అధికంగా నూనెలో వేయించిన పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు, కృత్రిమ పదార్థాలు కలిగిన ఆహారాలను కూడా గర్భిణులు దూరంగా ఉంచాలి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందించకపోగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్యాక్ చేసి విక్రయించే పండ్లు, సలాడ్లు కూడా గర్భిణులకు సురక్షితమైనవి కావని నిపుణులు చెబుతున్నారు. వీటిలో నిల్వ కాలాన్ని పెంచేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్‌లు, ఇతర కృత్రిమ పదార్థాలు ఉండే అవకాశం ఉంటుంది. ఇవి గర్భంలోని శిశువు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది.

సాల్మొనెల్లా బారిన పడే ప్రమాదం..

పచ్చి గుడ్లు లేదా పూర్తిగా ఉడకని గుడ్లను కూడా గర్భధారణ సమయంలో తీసుకోకూడదు. వీటిలో సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది.



## రోజ్ వాటర్‌తో చర్మ సంరక్షణ ఇలా..

రోజ్ వాటర్ (గులాబీ నీరు) అంటే గులాబీ రేకులను నీటిలో నానబెట్టి తయారు చేసే సువాసనభరితమైన సహజ ద్రావణం. భారతీయ ఇళ్లలో ఎన్నో ఏళ్లుగా దీనిని చర్మ సంరక్షణ కోసం ఉపయోగిస్తున్నారు. అయితే చర్మానికే కాకుండా కళ్ల ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా రోజ్ వాటర్ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ సెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దుమ్ము, కాలుష్యం వల్ల కళ్లకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే కళ్ల కోసం ప్రత్యేకంగా తయారైన, శుభ్రత ప్రమాణాలు పాటించిన రోజ్ వాటర్ మాత్రమే ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి. కళ్ల కింద ఏర్పడే నల్లటి వలయాలను తగ్గించడంలో రోజ్ వాటర్ ఉపయోగపడుతుంది. ఇందుకోసం రెండు టేబుల్ స్పూన్ల చల్లని పాలను, రెండు టేబుల్ స్పూన్ల చల్లని రోజ్ వాటర్‌తో కలిపి, ఆ మిశ్రమంలో దూదిని ముంచి కళ్ల కింద ఉంచాలి. సుమారు 20 నుంచి 25 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపించే అవకాశం ఉంటుంది.

కంప్యూటర్ ముందు ఎక్కువ సేపు కూర్చుంటే..

కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ముందు ఎక్కువసేపు పని చేయడం వల్ల కళ్లలో అలసట, ఒత్తిడి, స్వల్ప మంట వంటి సమస్యలు కనిపిస్తాయి. అలాంటి సమయంలో సాధారణ నీటిలో కొన్ని చుక్కల చల్లని రోజ్ వాటర్ కలిపి, కళ్లను మూసుకుని ఆ నీటితో ముఖం, కళ్ల చుట్టూ శుభ్రం చేసుకోవడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా కళ్లలో అసౌకర్యం కలగడం సాధారణమే. అలాంటి పరిస్థితుల్లో రోజ్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల కళ్లలోని మలినాలు తొలగేందుకు కొంతవరకు సహాయపడుతుంది. అనంతరం చల్లని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవడం మంచిది.

కళ్లలో మంట, చిరాకు ఉంటే..

కళ్లలో మంట, చికాకు లేదా స్వల్ప ఇర్రిటేషన్ ఉన్నప్పుడు రోజ్ వాటర్ ఉపశమనం కలిగిస్తుంది. కొన్ని చుక్కల రోజ్ వాటర్ ఉపయోగించి కళ్లను కొద్దిసేపు మూసుకుని విశ్రాంతి తీసుకుంటే చల్లదనాన్ని అందించి అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే కళ్లలో నేరుగా ఏదైనా ద్రావణాన్ని వేయడానికి ముందు జాగ్రత్త అవసరం.

## టైగర్ నట్స్ గురించి మీకు తెలుసా..

ఇటీవలి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారాలపై ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. అలాంటి సూపర్‌ఫుడ్స్‌లో టైగర్ నట్స్ కూడా ఒకటి. పేరు వింటే ఇవి గింజలని అనిపించినా, వాస్తవానికి ఇవి సైపెరస్ ఎస్క్యులెంటస్ అనే మొక్కకు చెందిన దుంపలు. స్పెయిన్‌లో విస్తృతంగా సాగు చేసే ఈ దుంపలను ఔషధ గుణాల కోసం కూడా ఉపయోగిస్తారు. వీటిని కాల్చి లేదా తేనెతో కలిపి తింటారు. అలాగే చర్మ సంరక్షణ ఉత్పత్తుల్లో కూడా టైగర్ నట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. వీటిలో ఉండే పోషకాలు శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఏర్పడే హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతిని అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఈ ఆక్సిడేటివ్ నష్టాన్ని తగ్గించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

చర్మ సంరక్షణకు..

చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కూడా టైగర్ నట్స్ ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ఒలేయిక్ యాసిడ్ చర్మానికి తగిన పోషణను అందించి, బాహ్య కాలుష్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి అవసరమైన కొవ్వు ఆమ్లాలను అందిస్తాయి. విటమిన్ ఇ సమృద్ధిగా ఉండటం వల్ల చర్మం త్వరగా ముడతలు పడకుండా కాపాడటంలో దోహదపడతాయి. ఎగ్జిమా వంటి కొన్ని చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయి. టైగర్ నట్స్‌లో పీచు పదార్థం కూడా సమృద్ధిగా ఉంటుంది. సుమారు 30 గ్రాముల టైగర్ నట్స్‌లో దాదాపు 10 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఈ ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడంతోపాటు శరీరంలోని వ్యర్థాలు, కొవ్వు, విషపదార్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంతో బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి ఉపయోగపడతాయి. అలాగే గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణకు కూడా ఫైబర్ మేలు చేస్తుంది.





## చకచకా రాకా మూవీ షూటింగ్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎలాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం.

## నవంబర్ 6న రామాయణ విడుదల

**అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం**




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు.

## కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం



ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది.ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు పూర్ణచంద్ర తేజస్వి సంగీతాన్ని అందించారు.

## తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు.ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు. తొలిసారి రియల్ లైఫ్ తండ్రీకొడుకులు వెండితెరపై కలిసి కనిపించనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై మెగా అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. 'కొరియన్ కనకరాజు' తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌లో 'బరి' మరో ప్రత్యేక చిత్రంగా నిలుస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



## గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి.